
# సలీమా

## ఉప్పల లక్ష్మణ రావు



అది జూన్ చివరి రోజు. ముష్కరుల దండు శిబిరంలో ఒంటరిపిల్ల గండు పిల్లుల మధ్య యెలుక. రాబందుల వలసి గువ్వ పిట్ట. తోడేళ్ళ గుంపు నడుమ మేక పిల్ల. బెబ్బులి మంద యెదుట లేగ దూడ. గండాలు చుట్టుముట్టిన పసికూన. సింహాల గుహలో లేడి కూన. రాక్షసుల చేజిక్కిన వనకన్య.

వారం రోజులైంది. అన్నపానాదులు ముట్టలేదు, సలీమా. నిద్ర యెరగదు. విశ్రాంతి సున్న. మనసు మనసులో లేదు. ఆత్మకి శాంతి అసల్లేదు. 109వ పంజాబీ పేరాషూట్ రెజిమెంటు చేతిలో చిక్కి వారం రోజులైంది. మొదట్లో ఆ పాకిస్తాన్ సైనికులు వాళ్ళల్లో వాళ్ళు కొట్లాడుకున్నారు, తుమ్ముర్లాడుకున్నారు, బండ బూతులు తిట్టుకున్నారు— సలీమా యెవరికి దక్కాలన్న తగవు తీరలేదు. ఇంతట్లో రెజిమెంటు ఆఫీసర్లు రంగస్థలమ్మీదికి దిగారు. ఆఫీసర్ల కళ్ళు సలీమా మీద పడ్డాయి. కిరాతకంలో ఆ ముష్కరుల తలదన్నిన వాళ్ళు ఆ ఆఫీసర్లు. సలీమాలాంటి చక్కని చుక్క ఆఫీసర్లకి తగిన మణిపూస, కాని సామాన్య సైనికుడు కన్నెత్తి చూడగల్గిన కన్యకారత్నం కాదని నిశ్చయించారు. అప్సరసలా కానవచ్చిన ఆమె శరీర లావణ్యం చూసి వాళ్ళ కళ్ళు మిరుమిట్లు గొల్పాయి. ఆమె వొంటివొంపులు చూసి వాళ్ళనోళ్ళువ్విళ్ళూరాయి. ఆమె చేతికి బేడీలు, కాళ్ళకి యినప గొలుసులు, లెఫ్టినెంట్ రషీద్ ఆమె భుజంపై చెయ్యేసి ముఖమల్లాంటి మేనుని తడిమాడు. సలీమా వొళ్ళు జలదరించి పోయింది. సెకండ్ లెఫ్టినెంట్ హబీబ్ సింహ మధ్యంలా వున్న ఆమె నడుం చుట్టు చెయ్యి వేశాడు. సలీమా శరీరం గగుర్పొడిచింది. కెప్టెన్ రహీమ్ ఎర్రగులాబీ రేకుల ఆమె చెక్కిళ్ళను నిమిరాడు, సలీమా మొహం ముచ్చెమటలు పోసి పోయింది. ఆమె యెవరివశం కావాలన్న తగవు తీరలేదు. ఆ సమయానికి రెజిమెంటల్ కమాండర్ మేజర్ హాదీ అక్కడ ప్రత్యక్షమయాడు. క్రౌర్యంలో విత్రహింసలో, బాంగ్లాదేశపు స్త్రీలని చెరచడంలో రాక్షసరాజు రావణుని తోసి రాజన్న పరాక్రమశాలి మేజర్ హాదీ చూపులు సలీమా మీద పడ్డాయి. సలీమా గుండెల్లో ములుకులు గుచ్చుకున్నాయి. తను రెజిమెంటుకి కమాండర్ కనుక రెజిమెంటు చేజిక్కించుకొన్న సొత్తుపై తనదే సర్వాధికారమని తాఖీదు జారిచేశాడు. అతగి తాఖీదుని సవాల్ చేసేవాడు ఆ రెజిమెంటులో యింతవరకు బతికి బట్టకట్టలేదు. అతడి ఫర్మానాని ధిక్కరించే వాడు అల్లా ఎదుట ఖుద్దున ఫిర్యాదు చేసుకోవలసిందే.

○ ○ ○ ○

టంగైల్ బాంగ్లాదేశ్‌లో పట్నంవూ కాదు, కేవలం బస్తీ కాదు, పెద్దవూరు. బాంగ్లాదేశ్ లోవున్న వెయ్యి వూళ్ళలో వొహ వూరులా ప్రశాంతంగా కాలం గడుపుతోంది, డిసెంబరు ఎన్నికల్లో బాంగ్లాదేశ్‌లో అన్ని వూళ్ళలాగే టంగైల్ కూడా తమ ఏకైక నాయకుడు ముజీబుర్ రహమాన్ అని లోకానికి చాటి చెప్పింది. అవామీలీగ్ సభ్యుడే తమ ప్రతినిధి అని యెలుగెత్తి ఘోషించింది. యావత్తు బాంగ్లాదేశ్‌లాగే టంగైల్లో కూడా స్వాతంత్ర్యోత్సాహం వెల్లి విరిసింది. ప్రజలు ఆనందభరితులయారు జయధ్వానాలు మిన్నుముట్టాయి.

మార్చి 28న పాకిస్తానీ కసాయి మూకలు బాంగ్లాదేశ్‌పై విరుచుకు పడ్డాయి. మరి నాలుగువారాలకి ఆకాశాన్నిమూసేసిన మిడతలదండులా 109వ పంజాబ్ పేరాషూట్ రెజిమెంటు హెలికాప్టర్లనుంచి టంగైల్ మీద పడింది. ఇంతకీ టంగైల్ చేసుకున్న పాపం యేమిటి? ఆ వూరిలో

వున్న ప్రతి కుటుంబం నుంచీ ఒక్కొక్క యువకుడు ముక్తివాహినిలో చేరి యాహ్యాఖాన్ చెరనుండి మాతృభూమి విముక్తికి కంకణం కట్టుకుని ముక్తివాహినిలో చేరడం. అందుకు శిక్షగా మేజర్ హాదీ తాలి పిరోచిత కార్యం ఆ వూరిలో వున్న స్త్రీల కళాశాలని నాశనంచేసి, అందులో చదువుకుంటున్న అమ్మాయిలని బానిసలుగా చేసుకోవడం.

० ० ०

సలీమా హుస్సేన్ బియ్యే చదువుతూంది. పద్దెనిమిదేళ్ళు యింకా నిండలేదు. ఆమె శరీరంలో నుంచి నవయవ్వనం తొంగి చూడ్డం మొదలెట్టింది. తల్లిదండ్రులు సామాన్య వసతున్న మధ్యతరగతి వారే అయినా బంగ్లాదేశ్ మీద భక్తిచేత తమ ఇద్దరి కొడుకుల కోరికపైనా వాళ్ళని ముక్తి వాహినిలో చేరడానికి పంపించారు. తన తోడి నేస్తుల్లాగే సలీమా కూడా ముక్తిని గెరిల్లాదళంలో చేరడానికి తగిన యేర్పాట్లకోసం నిరీక్షిస్తూంది. కాని యింతలో పశ్చిమ పంజాబీ కిరాతకులు టంగైల్‌పై దండు విడిసి తమ పైశాచిక చర్యలు ప్రారంభించారు.

० ० ०


సలీమాని తన వశం చేసుకుందుకు మేజర్ హాదీ శతవిధాల ప్రయత్నించాడు. తను కొల్లగొట్టిన జవాహారీని సలీమాకి కానుగ్గా అర్పించాడు. లాహోర్‌నుంచి తెప్పించిన పెర్లిన్ వలువలు ఉపదలుగా సమర్పించాడు, ఢాకాలో తయారైన మిఠాయిల్ని నజరానాగా అందించాడు. సలీమాకి సంకెళ్ల నుంచి విముక్తి కల్గింది. కాని మాతృదేశాన్ని మానభంగం కావించిన రాక్షసులకి లొంగి తన ప్రాణాలు దక్కించుకుందుకు ఆమె మనసొప్పలేదు.

మేజర్ హాదీ సలీమాని వశపరచుకుని వారంరోజులింకా కాలేదు. కాని ఆమె శీలాన్ని హరించలేకపోయాడు. ఇహ అతని ఓర్పు హరించిపోయింది.

ఆనాడు జూలై 6. మేజర్ హాదీ గడువు యిచ్చిన రోజు ఆనాటితో తీరిపోతుంది. సలీమాకది అటోయిటో తేల్చుకోవలసిన రోజు. చీకటి పడింది, త్రయోదశి వెన్నెల పిండారబోసింది. మేజర్ హాదీ తన బస చేరుకున్నాడు. నిషాలో మంచి హుషారుగా వున్నాడు, సలీమా గుండె రాయిచేసుకుంది. ప్రాణంవా— మానంవా? తను కన్నతల్లిమీద భక్తా— బతుకుమీద తీపా? సరే అనుకుంది. కడుపు చెరువై పోతున్నాయి శరీరం తనది కాదనుకుంది. మేజర్ హాదీ పడకచేరాడు. మేను వాల్చాడు. ఆకాశాన వెలుగుతూన్న చందమామని చూసింది సలీమా. తెల్లని పాన్పుమీద మల్లెలు చూసింది. తల్లిదండ్రుల్ని మనస్సులో నమస్కరించింది. వంగమాతకు జోహారు అర్పించింది. పడక చేరింది. మేను వాల్చింది;

० ० ०

తెల్లవారి మూడుగంటలు. కుమారి సౌకుమార్యాన్ని హరించిన హాదీ సుఖనిద్రలో మునిగున్నాడు సలీమా కన్ను మూయలేదు.



ఇద్దరు చిన్న పిల్లలు మాట్లాడుకుంటున్నారు.
"నేను మా గాళ్ ఫ్రెండ్‌కోసం రెండ్రూపాయలు ఖర్చుపెట్టాను అన్నాడొకడు.
"రెండ్రుపాయలు పెద్ద గొప్పేముంది?" అడిగాడు రెండోవాడు
"కాదనుకో! కానీ అమ్మాయి దగ్గర అంతే ఉంది మరి నేనేం చేయను" అన్నాడు మొదటివాడు.

గుండె గొంతుకలో కొట్టుమిట్టాడుతూంది. తను తీర్చిదిద్దుకున్న తీరూతెన్నూ తేటగా కనబడింది. నడుంవుకి గ్రెనేడ్ కట్టుకుని శత్రు పాకిస్తానీ టాంకుమీద కురికి టాంకుతో తనూ నాశనమైపోయిన వీరనారి రోషనారాని తల్చుకుంది. తన కత్తితో ముగ్గురు పాకిస్తానీ కిరాతకుల్ని కడతేర్చి ఆ కత్తికి తనే బలైన వీరవనిత షిరిన్ ఖానూ స్మృతికి సలాములు చెప్పుకుంది. తన కన్యాత్వాన్ని కిరాతకంగా అపహరించి గాఢనిద్రలో మునిగి తేల్తూన్న మేజర్ హాదీ తలగడకింద చేయి పోనిచ్చింది, హాదీకి ప్రాణం ప్రియమైన చైనీయ ఆటోమాటిక్ పిస్తలు మెల్లిగా పైకి తీసింది. సేఫ్టీ కేచ్ తప్పించింది.

"ఢామ్- ఢామ్- ఢామ్!" నిశ్శబ్దం నిలువునా బద్దలైంది

క్షిప్తపాటు విరామం.

"ఢామ్- ఢామ్- ఢామ్!" బద్దలైన నిశ్శబ్దం నిలువునా నీరైంది.

● ● ●

ముక్తివాహిని స్వప్నంలో కన్న 10వ పంజాబీ పెరాషూట్ రెజిమెంటు కంగారు పడి కళ్ళు నులుపుకుంటూ లేచింది. చిందరవందరగా పలాయనం చిత్తగించింది. తమ నాయకుని బసలోనే పేలుళ్ళు జరిగాయని తెలుసుకుని రెజిమెంటంతా వొక్కపాటున భవనంలోకి చొరబడింది. లెఫ్టనెంట్ రషీద్, సెకెండ్ లెఫ్టినెంట్ హబీబ్, కెప్టెన్ రహీములు పరుగున వొచ్చారు. మేజర్ హాదీ పడకగది తలుపులు బద్దలు కొట్టారు.

రక్తంతో తడిసిన పడకమీద మేజర్ హాదీ పీనుగై పడున్నాడు. నేలపై నెత్తురు చేరులో తడిసుంది. సలీమా మృతకళేబరం- కుడిచేతిలో ఆటోమాటిక్ పిస్తలు, యెడం చేతిలో చిన్న చీటీ నాల్గే పంక్తులు. బంగాళీ భాషలో.

"నా శత్రువుని చంపి నేను చచ్చిపోయాను".

"మాతృదేశ స్వాతంత్ర్యం కోసం ఉడతా భక్తిగా నేను చేయగల్గిన త్యాగం యిదే"

"జై బంగ్లా!- సలీమా హుస్సేన్. ●


## 1,00,000 రూ॥ల బహుమతులు గెలవండి

(మొదటి బహుమతి వెస్పా స్కూటర్. కలర్ టి.వి. టు ఇన్ వన్ జపాన్ మోడల్ 175/- లకే (బ్రైన్‌స్కీమ్)

9 ఖాళీ గళ్ళను గీసి 14 నుండి 22 వరకు అంకెలను ఒకసారి ఉపయోగిస్తూ ఎటుకూడినా మొత్తం 54 రావాలి ఎంట్రీలు 15 రోజుల్లోగా చేరాలి.

(మాదిరిమొత్తం 51)

| | | |
|---|---|---|
| 16 | 21 | 14 |
| 15 | 17 | 19 |
| 20 | 13 | 18 |

PARIS ENTERPRISES (JH)

K-301, Sunder Nagari, Nand-Nagari, Delhi-110 093.